విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు,శుక్రవారం 29,సెప్టెంబర్ 2023

సాగు పంటను దున్నేసిన రైతు

విశాలాంధ్ర-ఉరవకొండ : వేరుశనగ పంట సాగు చేసి రెండు నెలలు గడుస్తున్నా సకాలంలో వర్షాలు రాకపోవడంతో పంట చేతికి రాదు అని తెలిసి నాలుగు లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి సాగుచేసిన వేరుశనగ పంటను రైతు ట్రాక్టర్ తో దున్నేసింది. ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండలం చీకల గురికి గ్రామంలో రైతు పార్వతమ్మ తనకున్న ఎనిమిది ఎకరాల భూమిలో వేరుశెనగ పంట సాగు చేసింది వర్షాలు రాక పంట మొత్తం ఎండిపోవడంతో చివరికి పశువులకైన మేత దొరుకుతుంది అన్న ఉద్దేశంతో మొత్తం పంటను తొలగిచ్చేసింది. ఈ సందర్భంగా రైతు పార్వతమ్మ మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్లో తనకున్న ఎనిమిది ఎకరాలలో నాలుగు లక్షల రూపాయలు అప్పుచేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి పంట సాగు చేశానని వర్షాలు రాకపోవడంతో తాను తీవ్రంగా నష్టపోయానని ఆమె తన ఆవేదనను వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం...వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు గత ఖరీఫ్ సీజన్లో అరకొరగా కురిసిన వర్షాలకు రైతులు వేరుశనగ, కంది తదితర పంటలను సాగు చేశారని విత్తనం సాగు చేసి రెండు నెలలు గడుస్తున్నా వర్షాలు రాకపోవడంతో ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా కూడా పంటలన్నీ ఎండిపోతున్నాయని విధి లేని పరిస్థితుల్లో పంట చేతికి రాదని తెలిసి చాలామంది రైతులు పంటలను తొలగిస్తున్నారని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవడంలో ఘోరంగా విఫలం చెందిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నారాయుడు ఆరోపించారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని వర్షాలు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు గ్రామాలకు వెళ్లి వాస్తవ పరిస్థితులు తెలుసుకొని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పంట నష్టపోయిన రైతు పార్వతమ్మ

సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ రామాంజనేయులు మృతి

విశాలాంధ్ర-గుంతకల్లు: సీపీఐమండల సీనియర్ నాయకులు వైటి చెరువు ఏఐటియుసి హమాలీ సంఘం మాజీ మేస్త్రి కామ్రేడ్ రామాంజనేయులు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి,జిల్లా హమాలీ సంఘం అధ్యక్షులు మహేష్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాము రాయల్,వైటి చెరువు హమాలీ యూనియన్ శాఖ కార్యదర్శి వెంకటేష్ వైటి చెరువు గ్రామానికి వెళ్ళి ఆయన బౌతికాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విరభద్రస్వామి మాట్లాడుతూ కామ్రేడ్ రామాంజనేయులు 1996లో వైటి చెరువు గ్రామంలో హమాలి శాఖను ఏర్పాటు చేసి కొన్ని కుటుంబాలకు ఉపాధిని కల్పించారన్నారు. సీపీఐ పార్టీకి ఎనలేని సేవలందించారన్నారు.ఆయన మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైటి చెరువు హమాలీలు చెన్నకేశవులు, చిన్న రాయుడు,సుంకన్న,భాష తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని గన్నవారిపల్లె కాలనీ వాసి రేణప్ప కుమారుడు ఈశ్వర్ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడు. ఇదే కాలనీలో నివసిస్తున్న జడ్పిటిసి మెంబర్ దంపతులు కురువ వెంకట రమణమ్మ, కురవ రామ్ శేఖర్ లు విషయం తెలుసుకుని ప్రమాదానికి గురైన ఈశ్వర్ ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈశ్వర్ ఆరోగ్య స్థితిగతులపై కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసులు కావడం పేదవారవ్వడంతో తమ వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేశామన్నారు. అనంతరం జెడ్పిటిసి మెంబర్ దంపతులు కురువ వెంకట రమణమ్మ, రామశేఖర్లు తన చేతుల మీదుగా ప్రమాదానికి గురైన ఈశ్వర్ కు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వికలాంగుల జిల్లా అధ్యక్షుడు మారపు రెడ్డి,రంగనాథ్ రెడ్డి, ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి,చింతకుంట సర్పంచ్ కురువ శివరామయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

1న సాఫ్ట్‌బాల్ సీనియర్ జట్లు ఎంపిక

విశాలాంధ్ర-రాప్తాడు: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో అక్టోబర్ 16,17,18 తేదీల్లో జరిగే సీనియర్ సాఫ్ట్బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అనంతపురం జిల్లా పురుషుల, మహిళల జట్ల ఎంపికలు వచ్చే నెల ఒకటవ తేదీన ఉదయం 9 గంటలకు అనంతపురంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో నిర్వహించనున్నామని సాఫ్టుబాల్ ఏపీ సీఈఓ సి.వెంకటేసులు, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.శశిభూషణ్, కార్యదర్శి సి.నాగేంద్ర, జిల్లా అధ్యక్షుడు ఎల్.వి. హర్షవర్ధన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆధార్ కార్డు ధ్రువీకరణ పత్రముతో హాజరుకావలన్నారు. మరిన్ని వివరాలకు 9849553603 నంబరును సంప్రదించాలన్నారు.

వైసీపీ మండల కన్వీనర్ల నియామకం

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గం లోని ఆరు మండలాలకు కన్వీనర్లను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ ఆదేశాల మేరకు పార్టీకేంద్ర కార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలిపారు. రాప్తాడు, చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి, అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల కన్వీనర్లుగా జూటూరు శేఖర్, నర్సిరెడ్డి, కత్రా హనుమంతరెడ్డి, మామిళ్ళపల్లి అమర్నాథ్ రెడ్డి, జూటూరు శేఖర్, కదిరబ్బ రాధమ్మ, పూజారి లక్ష్మీ నరసింహులును నియమించారన్నారు.ఆరు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు ఉన్నందున క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధితోపాటు వైసీపీ మరోసారి అధికారం చేపట్టి జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు.

సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని సింగేపల్లి, కురువల్లి, బొమ్మనహాళ్, బండూరు తదితర గ్రామాల్లో గురువారం సామాజిక తనిఖీ గ్రామ సభలు ముగిశాయి. గ్రామాల్లో జరిగిన పనులు వివరాలు ఎంత నిధులు ఖర్చు చేశారు. ఎంతమంది కూలీలు పనులు చేశారని గ్రామసభల్లో చదివి వినిపించారు. అభ్యంతరాలు ఉన్న వాటిపై ప్రజలు కూలీలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపీవో రాజేష్, టెక్నికల్ అసిస్టెంట్లు రమేష్, నాగరాజు, సుధాకర్, బ్రహ్మయ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. 30వ తేదీనప్రజావేదిక.. ఈనెల 30వ తేదీన శనివారం 10 గంటలకు బొమ్మనహాల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో 17వ విడత సామాజిక తనిఖీపై ప్రజావేదిక కార్యక్రమం ఉంటుందని ఇన్చార్జి ఏ పీ ఓ రాజేష్ తెలిపారు .గత ఏడాది ఏప్రిల్ ఒకటి నుండి ఈ ఏడాది మార్చి 31 వరకు జరిగిన పనులపై, సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలను తయారు చేశారన్నారు. వాటిని బహిరంగ ప్రజావేదికలో వెల్లడిస్తా రన్నారు.

స్వర్ణకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని స్వర్ణకారుల సంఘం కార్యాలయం వద్ద గురువారము నూతన పట్టణ స్వర్ణ కారుల సంఘం ఆధ్వర్యంలో పేద స్వర్ణ కారులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పట్టణ స్వర్ణకారుల సంఘం ప్రెసిడెంట్ యు.జాకీర్ హుస్సేన్ చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ సలహాదారులు ఎస్. వలి, ఎస్.ఎం.డి. తాజుద్దీన్, మకుబ్బుల్ బాషా,బషీర్ జువెలర్స్ ప్రొప్రైటర్ బషీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ స్వర్ణకారుల సంఘం ప్రెసిడెంట్ యు.జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవర్తన పుట్టినరోజు, నూతన పట్టణ స్వర్ణకారుల సంఘం ఎన్నికైన సందర్భంగా ప్రతి స్వర్ణకార కార్మికుడు మిలాద్ నబీ పండుగ ఆనందంగా జరుపుకోవాలని తమ వంతు సహాయంగా పేద స్వర్ణకారులకు బియ్యం,కంది బేడలు తదితర 11 రకాల నిత్యవసర సరుకులు పేద స్వర్ణకారులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం సెక్రటరీ ఎ.ఖాజా,ట్రెజరర్ టీ.ఎం.షబ్బీర్, వైస్ ప్రెసిడెంట్ సలీం పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-కూడేరు: చిత్తూరు జిల్లా వేణుగోపాలపురం గ్రామానికి చెందిన వడ్డే భవ్యశ్రీ నీ హత్యచారం చేసి హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేసి కటినంగ సిక్షిచాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం వారు కూడేరులో విలేకరులతో మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా కఠిన చ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిహెచ్ నాయకులు పెద్దన్న, ఎంఆర్పిఎస్ నాయకులు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈద్ మిలాద్

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మేజర్ పంచాయతీ పరిధిలోని మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో ముఖ్యఅతిథి ముఫ్తీనయీముద్దీన్ రజ్వీ హాజరయ్యారు. బుధవారం రాత్రి ప్రవక్త ఆదర్శ జీవితం గురించి ప్రసంగించారు. గురువారం ఉదయం మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో భాగంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని గౌసే ఆజం మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో జూలూస్ తల పెట్టినారు. ఈ జులూస్ లో మక్కా మదీనా నమూనా కేశాలు ప్రదర్శిస్తూ, ప్రవక్త మహమ్మద్ గొప్పతనాన్ని చాటుతూ గేయాలు, చిన్నపిల్లల నాట్య రుత్యాల ఆలపించారు. ఈ జూలూస్ కనేకల్ మెయిన్ రోడ్ లోని దర్గా మస్జిద్ నుండి 11 గంటలకు బయలుదేరి ముస్లిం కింది గేరి వీధి, ఊరు వాకిలి, ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్, బజార్ ,కనేకల్ రాంనగర్ రోడ్, మీదుగా 1 గంటకు తిరిగి మసీదుకు చేరుకున్నారు.ఈ జూలుస్ లో ముస్లిం సోదరులతో పాటు కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించే వారు లేరా...?

▶నెలలు కావస్తున్నా తాగునీటి సమస్య తీరదా..

▶తాము రాజస్థాన్ ఎడారిలో నివసిస్తున్నామా..

విశాలాంధ్ర-తాడిపత్రి: ప్రక్కన పెన్నా నది, గండికోట రిజర్వాయర్ నుండి త్రాగునీటి సప్లై జరుగుతూ ఉన్న తమ కాలనీకి మాత్రం గుక్కెడు త్రాగునీరు అందించే వారు లేరా అని గన్నవారి పల్లి కాలనీలోని బిందెల కాలనీ, గౌసియా మసీదు కాలనీల మధ్య ఉన్న కాలనీ వాసుల ఆవేదన మీడియా ముఖంగా గురువారము వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక కుటుంబం జీవనం కొనసాగించాలంటే నిత్యవసర సరుకులు మాత్రమే కాదు త్రాగునీరు లేనిది ఏమి చేయలేం. అలాంటిది తాము సంవత్సరం నుండి త్రాగునీటి కోసం కష్టాలు పడుతున్న ఇక్కడికి ఏ అధికారులు కూడా తొక్కి చూడకపోవడం చాలా బాధాకరంగా ఉందని చెప్పారు. ఈ కాలనీలో నివసించే ప్రజలమంతా రోజు కూలి పని చేసు కుంటూ బ్రతికే వాళ్ళం అలాంటి వాళ్లకు ఇలాంటి త్రాగునీటి కష్టాలు పెట్టడం అధికారులకు ఏమైనా సమంజసంగా ఉందా అన్నారు. ముఖ్యమంత్రి హెల్ప్ లైన్ కు ఫోన్ చేసినప్పుడు రెండు రోజులు త్రాగునీరు వదులుతారు. మరల యధాతథంగా నీరు వదలకుండా తమ కాలనీ ప్రజలను నీటి కష్టాలు పాలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తు న్నారన్నారు. గన్నవారిపల్లి కాలనీకి సర్పంచ్ ఉన్నాడు. అసలు ఆయన ముఖమే తాము చూడలేదని, ఆయన ఏ రోజు తమ కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడలేదు అన్నారు. ఈ నీటి కష్టాలు చూస్తూ ఉంటే తాము ఏమైనా రాజస్థాన్ ఎడారిలో జీవిస్తున్నామా అని మాకు అనిపిస్తోంది. తాము మీడియా ముఖంగా మాట్లాడడానికి కారణం ఒక్కటే తమకు త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాము తప్ప ఎవరి మీద ఫిర్యాదు చేయలేదని వారు పేర్కొన్నారు. కావున ఉన్నత స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్రాగునీటి కష్టాలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ వ్యవసాయ రంగానికి చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ నిలిచిఉంటుందని ఆయన లేని లోటు తీరలేనిదని సీపీఐ అనుబంధం ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈమేరకు గురువారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు.హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మృతికి మల్లికార్జున తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ 98 ఏళ్ల వయసులో తుదిశ్వాస కోల్పోవడం తీరని లోటన్నారు.ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు స్వామినాథన్ ఎంతో కృషి చేశారన్నారు. 17సంవత్సరాలు గడచిపోతున్నా ఆ నివేదికలోని రైతాంగం యొక్క ప్రయోజనాలతో ముడిపడిన సిఫార్సులు ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు.వ్యవసాయ ఉత్పత్తులకు సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీసం 50 శాతం ఎక్కువగా కనీస మద్దతు ధర నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వానికి చేసిన సిఫార్సును అమలు చేసి రైతుల క్షేమం కోరడమే డా.ఎం.ఎస్. స్వామినాథన్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని మల్లికార్జున పేర్కొన్నారు.

భవ్యశ్రీని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : వడ్డెర భవ్యశ్రీని అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సంచార జాతుల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిరాదేవి డిమాండ్ చేశారు.గురువారం ఏపీ సంచార జాతుల సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.కులాయప్ప,సంచార జాతుల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిరా దేవి మాట్లాడుతూ 16వ తేదీన చిత్తూరుజిల్లా, పెనుగూరు మండలం, తాడ వేణుగోపాలపురం గ్రామానికి చెందిన వడ్డెర భవ్య శ్రీ ఇంటర్మీడియట్ చదువుతున్న ఆమెను ప్రేమ పేరుతో నలుగురు యువకులు వేధించి, ఆమెను నమ్మించి మోసం చేసి తీసుకెళ్లి నలుగురు యువకులు అత్యాచారం చేసి తల వెంట్రుకలను కత్తిరించి, హత్య చేసి బావిలోపల పడవేసిన సంఘటన ను దారుణమైన చర్య అన్నారు. పోలీసులు నిందితులను కఠినంగా శిక్షించేది పోయి రాజీ ప్రయత్నాలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.ఇప్పటికైనా నిందితులను కఠినంగా శిక్షించేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవ్యశ్రీ సంచార విముక్త జాతులకు చెందిన బాలిక కాబట్టే ప్రభుత్వం, మహిళా కమిషన్, రాజకీయ పార్టీలు స్పందించకపోవడం సరైనది కాదని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మిలాద్ ఉన్ నబి పండుగ వేడుకలు

విశాలాంధ్ర-యాడికి : యాడికి మండల కేంద్రంలో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి పండుగ వేడుకలను గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మక్కా మదీనా ప్రతిమలను అందంగా అలంకరించి ప్రత్యేక వాహనాలలో ఉంచి గంధంతో మత గురువులు ఉమర్ అలీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకున్నారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు. యాడికి ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశాడు. జామియా మసీదు ముతువల్లి చిక్కేపల్లి పకరుద్దీన్,వైస్ ముతువల్లి మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి భగత్ సింగ్

విశాలాంధ్ర - జెఎన్టియుపి : యువతకు స్ఫూర్తి ప్రదాత భగత్సింగ్ అని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, నగర కార్యదర్శి మోహన్ కృష్ణ పేర్కొన్నారు. గురువారం అనంతపురం సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష వేయగా చిరునవ్వుతో మృత్యువును సైతం స్వాగతించి దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ లీకల్, బికెస్ మండల నాయకుడు చాంద్ భాషా, వాసు, సురేష్ పాల్గొన్నారు.

బ్రిడ్జిని పరిశీలించిన ఎంపీ, జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలో పెన్న అహోబిలం వద్ద ఉన్న ఐరన్ బ్రిడ్జిని అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, గురువారం పరిశీలించారు. పెన్నహోబిలం సమీపంలో ఉన్న వందేళ్ల నాటి ఐరన్ బ్రిడ్జి వృధాగా ఉండడంతో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ మీద పడిపోయిన బ్రిడ్జిల స్థానంలో వంతెనల నిర్మాణం కోసం ఐరన్ ను మళ్లీ ఉపయోగించుకునేందుకు పనికి వస్తుందా లేదా అనేది పరిశీలించాలని ఎంపీ, జెసి సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, ఎన్హెచ్ ఎస్ఈ, ఎన్హెచ్ ఈఈ మధుసూదన్, తహశీల్దార్ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగు సరికొత్త సీరియల్

విశాలాంధ్ర - అనంతపురం : అక్టోబర్ రెండో తేదీ నుంచి జీ తెలుగులో ఆసక్తికర కద కథనంతోఅత్తాకోడళ్ల మధ్య సాగే సరికొత్త సీరియల్ 'సీతే రాముడి కట్నం సీరియల్ మధ్యాహ్నం రెండు గంటలకు ప్రసారమవుతుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సీరియల్లో అత్తాకోడళ్ల మధ్యనున్న ప్రత్యేకమైన బంధాన్ని కొత్తకోణంలో చూపించనున్నామన్నారు. ఈ సీరియల్లో సీతగా వైష్ణ వి.రామ్ సమీర్ నటిస్తున్నా రనీ, మహాలక్ష్మిగా మంజుల పరిటాల నటించడం విశేషమన్నారు. ఇక, సీత తండ్రి శివకృష్ణ పాత్రలో ప్రముఖ నటుడు ఇంటూరి వాసు కనిపించనున్నారని తెలిపారు. సీతే రాముడి కట్నం సీరియల్ ప్రారంభంతో మిగతా సీరియల్స్ ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయని వివారించారు.

బాబు అరెస్టుతోనే జగన్ కు పతనం మొదలు

- వచ్చే ఎన్నికల్లో బీసీలు వైసీపీని ఇంటికి సాగనంపుతారు
- మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర - రాప్తాడు : చంద్రబాబు అరెస్టుపై అందరికంటే ఎక్కువగా బీసీలు తీవ్రంగా స్పందిస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అని అన్నారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న రిలే దీక్షల్లో గురువారం వాల్మీకులు పాల్గొని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మాజీ మంత్రి పరిటాల సునీత దీక్షల్లో పాల్గొని వాల్మీకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకపోయినా జైలుకు పంపారని గతంలో ఎప్పుడూ ఇంటి నుంచి అడుగు బయటపెట్టని భువనేశ్వరిని కూడా రోడ్డేక్కేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు కుటుంబం చేస్తున్న వ్యాపారాలు చూస్తే ఆయనకు రూ.300 కోట్ల రూపాయల అవినీతి ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టుపై కొందరు మంత్రులు ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారు కూడా అరెస్ట్ అయి జైలుకు వెళితే ఇళ్లలో వారి పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలన్నారు. త్వరలోనే నిజాయితీగా బయటికి వస్తారని.. ఆరోజు వైసీపీకి ఏ నియోజకవర్గంలో కూడా డిపాజిట్లు రావని స్పష్టం చేశారు. వాల్మీకుల కోసం టిడిపి హయాంలో అనేక కార్యక్రమాలు చేపట్టారని వివరించారు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మొదటినుంచి చంద్రబాబు చెప్పున్నారని అందుకనుగుణంగా అసెంబ్లీలో ఆమోదం కూడా తెలిపారని గుర్తు చేశారు. వాల్మీకులు చేపలు పట్టేందుకు పథకాలు తెచ్చి ప్రోత్సహించారని గుర్తు చేశారు. కచ్చితంగా జిల్లాలో వాల్మీకులంతా వైసిపి నాయకులకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి, రామగిరి మాజీ ఎంపీపీలు కుంటిమద్ది రంగయ్య, మండల ప్రధాన కార్యదర్శి జి.ముత్యాలప్ప, అంకె అమరేంద్ర, పి నరసింహులు, డి.రాజు, అంకె అక్కులప్ప, మల్లికార్జున, హిందూపురం మహిళా ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ, నక్క నాగరాజు, దండు ఓబులేసు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం రాయదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వాల్మీకి కులస్తుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు బొమ్మనహాల్ మండలం నుండి టిడిపి వాల్మీకి నాయకులు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేసప్ప, బంగీ లోకేష్, ముక్కన్న, రామస్వామి, నాగరాజు, ఎస్.వన్నూరు స్వామి, చెవులు వన్నూరు స్వామి, ఉద్దేహాళ్ సంగప్ప,సైకిల్ షాప్ హనుమంతు, గోవిందవాడ సుంకన్న, హేమంత్,సింగేపల్లి వన్నూరు స్వామి,గోవిందవాడ మహమ్మద్ వలి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శింగనమల: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా పార్టీల పిలుపు మేరకు శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆలంనరసానాయుడు ఆదేశాల మేరకు తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శింగనమల శ్రీ రంగరాయల చెరువు లో జల దీక్ష చేపట్టారు. ఈకార్యక్రమాని రైతు సంఘం జిల్లా కార్యదర్శి చెన్నప్పయాదవ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్, బెస్త కృష్ణ మూర్తి, బెస్త శంకర్, బెస్త పైక్ష, బెస్త లక్ష్మయ్య, బెస్త ఓబిలేసు, బెస్త ప్రసాద్,బెస్త మల్లి,,దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఆదినారాయణ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఉరవకొండ : రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ ఓడిపోతుందని తెలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓటమి భయంతోనే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసినట్లు ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ విభాగం ఈడిగ సోదరులు (గౌడ్స్) గురువారం ఉరవకొండలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆదేశాలతో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి రిలే నిరాహార దీక్ష శిబిరం వరకు నల్లజెండాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ఈడిగ సంఘం నాయకులు జగదీష్,వేణు, గోపాల్, పుల్లయ్య, విశ్వనాథ్, కృష్ణ, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గుంతకల్లు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ గుంతకల్లు పట్టణంలో మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. బాబు కి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ 16వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన గుంతకల్లు నియోజకవర్గం ఐటీడీపి సభ్యులు దీక్షా శిబిరం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తలారి మస్తానప్ప,కేశప్ప,రామంజినేయులు,హనుమంతు,వాల్మికి రాము, నందీశ్వర్, కసాపురం రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అనంతపురం : మాజీ సీఎం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం దుర్మార్గమని, ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబుకు మద్దతు లభిస్తోందని, న్యాయమే గెలుస్తుందని టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. గురువారం బాబుకు తోడుగా ఒక నియంత పై పోరాటానికి నేను సైతం రిలే నిరాహార దీక్షలు 15వ రోజు కూడా కొనసాగాయి. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలంతా నిరసిస్తున్నారని, సీఎం జగన్ కు, వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రజలంతా ఎన్నికల కోసం వేచి చూస్తున్నారన్నారు. రిలే నిరాహార దీక్షలకు పలువురు మేధావులు, గృహిణులు, సీనియర్ సిటిజన్స్ మద్దతు పలికారు. దీక్షలో డాక్టర్స్ అసోసియేషన్, మేదర సంఘ నాయకులు దీక్షలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు,శుక్రవారం 29,సెప్టెంబర్ 2023

ఏఐఎస్ఎఫ్ 30 వ జాతీయ మహాసభల మహా ప్రదర్శన

విశాలాంధ్ర -కదిరి : బేగసురాయ లోని జీడీ కాలేజ్ నుంచి ర్యాలీ ప్రారంభించి జీడీ గ్రౌండ్ లో పెద్ద ఎత్తున 30వ జాతీయ మహాసభ సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 30వ జాతీయ మహాసభలకు శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా నుంచి 5 మంది ప్రతినిధులుగా పాల్గొన్నారని తెలియచేసారు. బహిరంగ సభలో వక్తలు మాట్లాడుతూ కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం విశ్వావిద్యాలయాల్లో మతాన్ని రెచ్చగొడుతూ, విద్యార్థుల మధ్య ఐక్యమత్యాన్ని చీలుస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత యూనివర్సిటీ లో దళిత విద్యార్థుల పైన దేశ వ్యాప్తంగా దాడులు ఎక్కువైందని, దేశం లో విద్యను పూర్తిగా కార్పొరేట్ కు అనుకూలంగా మార్చేశారని,దీనికి నిదర్శనమే నూతన జాతీయ విద్యా విధానం వల్ల దేశంలో సామాన్యులు విద్యకు దూరం అవుతాన్నారని ఇది కేవలం పేద విద్యార్థుల పొట్ట కొట్టడానికే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చారన్నారు. నాలుగు రోజుల పాటు జరుగే ఈ

మహాసభలో దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాల ప్రతినిధులు దేశంలో విద్యారంగ పరిరక్షణకై, విద్య, ఉపాధి అవకాశాలు కోసం ఏవిధంగా పోరాడి సాధించాలో చర్చించి తీర్మానాలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, విద్యాకషాయకారణకు వ్యతిరేకంగా పోరాటాలకు ఉన్నదమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్లజోడు పవన్,జిల్లాసహాయకార్యదర్శి శేషు మహేంద్ర, పాల్గొన్నారు.

పండుగ రోజు ఆగని పోరాటం

- పస్తులుండి ఇంటి బాడుగలు కట్టాము..
- ఇంటి పట్టాలు ఇచ్చేదాక పోరాటం ఆగదు..
- భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటం...

విశాలాంధ్ర - చిలుమత్తూరు : మండలంలో కోడికొండ చెక్ పోస్ట్ లో ఇంటి స్థలాల కోసం పేదలు చేస్తున్న పోరాటం ,వారి పోరాట స్ఫూర్తి ఎంతో ప్రేరణను కల్గిస్తుంది. గురువారం ముస్లిం లకు ఎంతో ముఖ్య మైన పండుగ (మిలాన్ ఉన్ నభీ) మహమద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఇంటిల్లి పాది వారి సంస్కృతి పద్ధతుల్లో ఆచరిస్తారు. దీని కారణంగా గురువారం రోజు తాత్కాలిక ంగా పోరాటాన్ని వాయిదా వేద్దామని సూచించిన పండుగైన పోరాటాన్ని ఆపబోమని ముస్లిం సోదరులు ప్రతిమభూని పోరాట కార్యక్రమాన్ని కొనసాగించారు. మేం పస్తులుండి ఇంటి బాడుగలు కడుతుంటాము,అలా చాల రోజులు పర కడుపుతో నిద్రించిన రోజులు ఉన్నాయి. ఈ పోరాటం ద్వార ఇంటిని సాదించుకుంటే కొంచేం మేలైన జీవితం గడపవచ్చు అందుకే ఈ పోరాటాన్ని ఆపేది లేదని చాటి చెప్పారు. పండుగ కదా ఎవరూ ఉండరని సిపిఎం నాయకులు బావించినప్పటికి ఈ తరహాలో హాజరు కావడం వారి పోరాట స్ఫూర్తిని అభినందించారు. ఈ పోరాట కేంద్రం హైవేకి దగ్గరగ ఉండటంతో అటుగా వెళ్లే ప్రయాణికులు ప్రశంశిస్తున్నారు. ఈ సందర్భంగా భగత్ సింగ జయంతి వేడుకలను భూస్వాదీన పోరాట కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జోహార్ భగత్ సింగ్ అంటూ నినాదాలు చేశారు.భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటం ముందుకు తీసుకెల్తామని వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ప్రవీన్ కుమార్ అన్నారు.పోరాటంలో 50 శాతం వరుకు మైనారిటీలు ఉన్నారని పండుగను లెక్క చేయకుండా పోరాటంలో పాల్గొనడం వెనుక వారు ఇళ్లు లేక ఎన్ని కష్టాలు పడ్డారో అర్థం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు రమేష్, ఆనంద్, నరసింహ, ఇళ్ల స్థలాల పోరాటం కమిటీ సభ్యులు శివకుమార్, మణిస్వామి, రహంతుల్లా, హనీఫ్, రియాజ్, ఆనంద్, చరణ్,ఇర్షాద్,అంజి లైలున్ బి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ 116 వ జయంతి

విశాలాంధ్ర -హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని చౌళూరు గ్రామంలో గురువారం వైయస్సార్సీపి నాయకురాలు మధుమతి రెడ్డి నివాసంలో భగత్ సింగ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ, పంజాబ్లోని బంగా ప్రస్తుతం ఈ ప్రాంతం పాకిస్తాన్ అనే చిన్న గ్రామంలో 1907, సెప్టెంబరు 28న జన్మించారు. బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన వీరుడు భగత్ సింగ్. భగత్ సింగ్ పేరు వింటే చాలు.. యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది. ఆయన ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపింది. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయి వీరుడు మన భగత్ సింగ్. ఇంక్విలాబ్ జిందాబాద్ అన్న నినాదంతో, భారత దేశ ప్రజల గుండెల్లో చిరుకాలం జీవిస్తున్న అమర వీరుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.

ఆర్డిటి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర -ధర్మవరం: పట్టణంలోని గుట్ట కింద పల్లి లో గల ఆర్డిటి స్టేడియంలో ఆర్డిటి వారు నిర్వహిస్తున్న ఏబీఎన్ గవర్నమెంట్ లో భాగం గా అండర్ 15 బాలుర విభాగంలో ధర్మవరం అండ్ చిన్మయ స్కూల్-హిందూపురం మధ్య జరిగిన మ్యాచ్లో ధర్మవరం జట్టు ఘనవిజయం సాధించిందని కోచ్ రాజశేఖర్ తెలిపారు. వారు మాట్లాడుతూ మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ధర్మవరం జట్టు 40 ఓవర్లతో 33 పరుగుల భారీ స్కోర్ చేసిందని వారు తెలిపారు. ధర్మవరం జట్టులోని ఎస్. నందకిషోర్ 67 బంతుల్లో 101 పరుగులు, ఎం. లక్ష్మీనరసింహ 59 బంతుల్లో 58 పరుగులు చేశారని తెలిపారు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన చిన్మయ స్కూల్ హిందూపురం జట్టు వారు 49 పరుగులకు ఆల్ అవుట్ అవ్వడంతో ధర్మవరం జట్టు 254 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిందని తెలిపారు. ధర్మవరం జట్టులోని నరసింహ నాలుగు వికెట్లు తీసి ధర్మవరం జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. క్రీడల్లో మంచి ధ్యాసతో ఆడితే విజయం తప్పక వరిస్తుందని తెలిపారు.

కార్యకర్తలకు సభ్యత్వ కిట్లు పంపిణీ

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర -ధర్మవరం: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లను వాలంటీర్లకు కార్యకర్తలకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన పార్టీ గుర్తు అయిన గాజు గ్లాసులు, పార్టీ నోట్ బుక్స్ ను, పార్టీ బ్యాగ్స్ ను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో మొత్తము 2303 క్రియాశీలక సభ్యత్వాలు చేసిన ప్రతి ఒక్క వాలంటరీకి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్క క్రియాశీలక కార్యకర్తకు అండగా ఉంటామని, జనసేన పార్టీని ప్రతి ఒక్క క్రియాశీలక సభ్యుడు ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. అలాగే ఈ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం వలన ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో క్రియాశీలక సభ్యులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా సౌకర్యము 50 వేల మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని వారు తెలియజేశారు. అనంతరం వాలంటీర్లను, కార్యకర్తలను వారు ఘనంగా సన్మానించారు.

వైయస్సార్ బీమా పంపిణీ

విశాలాంధ్ర -ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధి సచివాలయం పరిధి లోగల చిలకల వీరేంద్ర కుమార్ (37) అను వ్యక్తి ఈనెల 26వ తేదీ క్యాన్సర్ తో మృతి చెందడం జరిగింది. ఈ మృతి చెందిన వ్యక్తి వైయస్సార్ బీమా సహజ మరణానికి అర్హులు అయ్యారు. నామిని అయినటువంటి భార్య చిలకల వాణి ముందస్తు ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు పదివేల రూపాయలను కౌన్సిలర్ తీర్థాల స్వర్ణలత నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ తీర్థాల రమణ, సుభాన్ భాష వార్డు సంక్షేమ అభివృద్ధి కార్యదర్శి నాగరత్నమ్మ, శ్రీకాంత్,వార్డు వాలంటరీ స్వాతి పాల్గొన్నారు.

30న కౌన్సిల్ సమావేశం

మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న

విశాలాంధ్ర -ధర్మవరం: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గల కౌన్సిల్ హాల్లో ఈనెల 30వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో అజెండాలో సూచించిన 32 అంశాలపై చదివి, వినిపించి, కౌన్సిలర్ల ఆమోదం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అజెండాలో గాంధీ సర్కిల్, కాలేజ్ సర్కిల్ వద్ద నాలుగు దిక్కులకు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయుట గూర్చి, పార్థసారధి నగర్-2 నందు సిసి డిస్పోజల్ కాలువ వేయుట, సుందరయ్య నగర్-2 నందు సిసి డ్రైన్ వేయుట, అదేవిధంగా అజెండాలో కేటాయించిన పలు వార్డుల్లో సీసీ రోడ్లు, కాలువలు ఆమోదింప చేయుట, టెండర్దారుల యొక్క టెండర్ను ఆమోదింపు చేయుట, పట్టణంలోని అన్ని వార్డులలో త్రాగునీటి సమస్య, కాలువలు, వీధి దీపాలు, ప్యాగింగు తదితర అంశాలపై కౌన్సిలర్ల ద్వారా సమస్యలు తెలుసుకొని ఆమోదింపే చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కావున పట్టణంలోని అన్ని వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ అధికారులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

టీడీపీకి... సీపీఐ, జనసేన సంఘీభావం

విశాలాంధ్ర -పెనుకొండ: నియోజకవర్గ కేంద్రం ముందు అంబేద్కర్ సర్కిల్లో గురువారం చంద్రబాబు నాయుడు అరెస్టుకు 16వ రోజు టీడీపీ జిల్లా అధ్యక్షులు బికే.పార్థసారథి, సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీ రాముల నేతృత్వంలో చంద్రబాబును అరెస్టుకు నిరసనగా విన్నుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.నాయకులు,కార్యకర్తలు అర్థనగ్న ప్రదర్శన నిర్వహించి చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలని, చంద్రబాబు ప్రజల కోసం కష్టపడే ప్రజా నాయకుడని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లాగ దుర్మార్గుడు కాదని, జగన్మోహన్ రెడ్డి ఆర్థిక ఉగ్రవాదిని త్వరలోనే చంద్రబాబు బయటకు వస్తారని, నారా లోకేష్ కూడా అరెస్టు చేస్తారని, వదంతులు వినిపిస్తున్నాయని, లోకేష్ ను అరెస్టు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మేము సైతం బాబుతో రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర -కదిరి: చంద్ర బాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు 18వ చేరాయి. గురువారం తలుపుల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులను కాల రాస్తున్నారని మండిపడ్డారు.తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఈడిగ కల్లుగీత కార్మికులు,టీడీపీ శ్రేణులు స్వచ్ఛందంగా వచ్చి మద్దతు తెలుపుతున్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాలాంధ్ర - పుట్టపర్తి : ప్రముఖ రచయిత, కవి, సాహితీ కారుడు, నవయుగ చక్రవర్తి గుఱ్ఱం జాషువా సేవలు ఎనలేని వని జిల్లా కలెక్టర్ పి అరుణ బాబు పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రముఖ రచయిత, కవి,సాహితీకారుడు గుఱ్ఱం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ కార్తీక్ తో కలిసిపూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాంఘికసంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, డి ఆర్ డి పి డి నరసయ్య, పశుసంవర్ధక జెడ్ శుభ దాస్,ఐసిడి పిడి, లలిత కుమారి, ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - కదిరి : హాస్టల్ కు ఆమడ దూరంలో వార్డెన్లు, గాలిలో దీపంలా వసతి గృహల విద్యార్థుల భద్రత అన్న కథనానికి సోమవారం ప్రచురించిన కథనానికి స్పందన లభించింది. గురువారం ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహాన్ని సందర్శించి వార్డెన్ జయరామి రెడ్డి, విద్యార్థుల వివరణ కోరగా గత మూడు రోజుల నుండి విద్యార్థులకు తాజా కూరగాయలతో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన విశాలాంధ్రకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర -ధర్మవరం: ఈనెల 30వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించబడే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బి.కె ముత్యాలప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ఎన్జీవో హెూం లో ఏపీటీఎఫ్ జోనల్ సర్వసభ్య సమావేశమును నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోణంకి అశోక్ కుమార్ ముత్యాలపులు మాట్లాడుతూ ఈనెల 30న నిర్వహించబడే ధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రవీంద్రారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి శివానంద, సికె పల్లి అధ్యక్షులు బాలయ్య, ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్ దుర్గాప్రసాద్, జిల్లా కౌన్సిలర్సు శంకర్ నారాయణ, వాసు కుమార్, హేమంత్ కుమార్, నాగభూషణం, సాయిరాం, రవికుమార్, చంద్రశేఖర్ గౌడ్, గోవిందరాజులు, మనోహర్, నాగేంద్ర, పెద్ద ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర -పెనుకొండ: పద్మభూషన్ గుర్రం జాషువా జయంతిని ఆర్ ఏ బి అధితి గృహమునందు గురువారం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాన్ని గురించి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా , బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు మహాత్మ జ్యోతిరావుపులే తరువాత ఆ నాటి సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయన్ని, గురుంచి ఈ సమాజములో అతని రచనల మరియు పద్యలు ద్వారా బలహీన మరియు వెనకబడిన వర్గాల వారిని చైతన్యవంతులును చేశారని ఆయన తెలిపారు. రవికుమార్, రామకృష్ణ, క్రిష్టఫర్, కదిరిప్ప, రామాంజినేయులు, మారుతీ, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మండల అధ్యక్షుడిగా డిఎల్.యంజరే గౌడ్

విశాలాంధ్ర -గుడిబండ : గుడిబండ వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడిగా డిఎల్ యంజరే గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకముంచి ఈ పదవి రావడానికి కారణమైన ఎమ్మెల్యే తిప్పేస్వామికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,అలాగే మండలంలోని నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మండల అధ్యక్షుడి గా నియమితులైన డిఎల్ యంజరే గౌడ్ కు వైకాపా నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు

వాల్మీకి విగ్రహం కోసం విరాళం

విశాలాంధ్ర -బత్తలపల్లి: మండలం పరిధిలోని ఈదుల ముష్టూరు గ్రామంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు కోసం అదే గ్రామానికి చెందిన బోయ సాంబ తన తల్లి శివమ్మ జ్ఞాపకార్థం రూ.5.116 లను విరాళం కమిటీ సభ్యులకు అందించారు.గ్రామం కోసం తనవంతు ఇంకా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ మారుతి గౌడ్ నాగార్జున, అదెప్ప, నాగేంద్ర,పుల్లా శివయ్య,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనం

విశాలాంధ్ర -బుక్కపట్నం: వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం సర్వనాశనం అయిందని సత్య సాయి జిల్లా కార్యదర్శి సామ కోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మల్లిరెడ్డిలు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూవైసిపి ప్రభుత్వం రాష్ట్రం సర్వనాశనం అయిందని నాలుగు సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు యశోద రాయుడు, తెలుగు మహిళా అధ్యక్షులు లావణ్య గౌడ్, నాయకులు వెంకట రాముడు,మాజీ ఎంపీపీ బాలు, సయ్యద్ బాషా, శ్రీరాములు, వాజిద్,తెలుగు యువత నాయకులు శ్రీనివాసులు ,మంజునాథ్, కిష్టా,తదితరులు పాల్గొన్నారు.

మహిళల పై లైంగిక వేధింపులు ఆపాలి

-పరిశ్రమలలో పని భారం తగ్గించాలి
-జిల్లా మహిళా సదస్సులో రాష్ట్ర కన్వీనర్ ధనలక్ష్మి

విశాలాంధ్ర-గోరంట్ల: మహిళలు కుటుంబ పోషణ కోసం అన్ని పరిశ్రమలలో అన్ని రంగాలలో కష్టపడుతున్నారని పరిశ్రమలలో జరుగుతున్న మహిళల పై లైంగిక వేధింపులు ఆపాలని జిల్లా సదస్సులో రాష్ట్ర మహిళా కన్వీనర్ ధనలక్ష్మి కోరారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని షాది మహల్ నందు శ్రామిక మహిళ సమన్వయ కమిటీ ప్రథమ జిల్లా సదస్సు నిర్వహించారు , ఈ సందర్భంగా మహిళలపై అనేక రకాలుగా లైంగిక వేధింపులు దాడులు జరుగుతున్నాయని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి మహిళలకు అండగా నిలవాలన్నారు, పని వేళలు తగ్గించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, నూతన యాప్ ల విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు, అలాగే మహిళలకు ప్రభుత్వం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దిల్షాద్, జిల్లా నాయకులు శ్రీదేవి, సౌభాగ్య, నారాయణమ్మ, మానస, సుబ్బమ్మ, లక్ష్మీదేవి, లావణ్య, మంజుల రాధా మాహ దేవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్, పెదబల్లి బాబా, రమేష్,సాంబ, నరసింహప్ప, చిలమత్తూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వినూత్న నిరసన

విశాలాంధ్ర-పుట్టపర్తి: చంద్రబాబు నాయుదు అక్రమ అరెస్టు నిరశిస్తూ తాళ్లతో ఉరి వేసుకొని వినూత్న రీతిలో టిడిపి నాయకులు నిరసన తెలిపారు. గురువారం టిడిపి కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 17వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మాజీమంత్రి పల్లెరఘు నాథ్ రెడ్డి మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా చంద్ర బాబును అక్రమ అరెస్ట్ చేశారని, ఇలాంటి నీతిమాలిన చర్యలు వైసిపి ప్రభుత్వం మానుకోవాలని లేదంటే ప్రజా ఉద్యమంలు మరింత ఉధృ తం చేస్తామని హెచ్చరించారన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపి పార్టీ బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయమన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని. వైసిపి ప్రభుత్వం కుట్రపూరితమైన చర్యలతో అక్రమ కేసులతో తమ అధినాయకుని ఎంతోకాలం బంధించలేరన్నారు. చంద్రబాబు పర్యటనలకు. లోకేష్ పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక జగన్ ఇలాంటి తప్పుడు కార్యక్రమా లకు శ్రీకారం చుట్టారన్నారు . రాష్ట్రంలోనే కాక ప్రపంచ దేశాలలో కూడా ఒక నాయకుడు గురించి ఇంతలా నిరసన వెళ్ళు ఎత్తడం ఎప్పుడూ చూడలేదని దేశ విదేశాలలో సైతం అభిమానులను సంపాదించుకున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుదు అన్నారు. ఎంతోమందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత తమ అధినాయకునికే దక్కుతుందన్నారు.ఇలాంటి నీచమాలిన నిర్ణయాలు జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా మానుకోకపోతే ఆ భగవంతుడు క్షమించడు అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బచ్చల పుల్లయ్య,నాయకులు రత్నప్ప చౌదరి,సామకోటి ఆదినారాయణ,జయప్రకాష్, బొమ్మయ్య, శ్రీరామ్ రెడ్డి, మహమ్మద్ రఫీ. తెలుగు యువత నాయకులు మనోహర్ ఓబుల్ రెడ్డి గణేష్ మహిళా నాయకురాలు బుక్కపట్నం మాజీ సర్పంచ్ యశోదమ్మ. లావణ్య. మాధవి. మరియు. ఆరు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్-ఉన్-నబీ.. వేడుకలు

విశాలాంధ్ర - ధర్మవరం : ప్రపంచ శాంతి కోసం మానవాళికి విలువైన సందేశాలు ఇచ్చిన మహెూన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం దైవ ప్రవక్త మహమ్మద్ జయంతి వేడుకలు, మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు మైనారిటీ నాయకుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అన్సార్ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్తకు సంబంధించిన జెండాలను చేత పట్టుకొని, కొత్తపేట నుండి ప్రధాన రహదారులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్తకు అనుకూలమైన నినాదాలు హెూరత్తించారు. తదుపరి పట్టణంలోని చెరువు కట్ట దగ్గర గల ఖాదర్ వలీ దర్గా వద్ద నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. దర్గా ప్రతిమను ప్రత్యేకమైన వాహనంలో ఏర్పాటు చేసిన వైనం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం పట్టణ ముస్లిం మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ఖాద్రీ దర్గా ఆవరణములో వందలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది ముస్లిం సోదరులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

బాబు అరెస్టుతో జగన్ రెడ్డి అరాచకం పరాకాష్టకు చేరింది

విశాలాంధ్ర -పెనుకొండ: అనంతపురం నుంచి పెనుకొండలోని బాబయ్య స్వామి దర్గాకు 76 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తున్న నాయకులకు గురువారం సంఘీభావం తెలియచేస్తూ ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహకా కార్యదర్శి సవితమ్మ. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుదు అక్రమ అరెస్టుకు జకీవుళ్ళ గత నాలుగు రోజులుగా పాదయాత్ర చేస్తున్నారు. గురువారం పెనుకొండ చేరుకోగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఘన స్వాగతం పలికి సన్మానించిన సవితమ్మ అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. దర్గా వరకు ర్యాలీగా వెళుతూ దర్గాలో ప్రత్యేకమైన పూజ నిర్వహించిన అనంతరం మీడియా తో మాట్లాడుతూ చంద్రబాబు నాయుదుకి తొందరగా రిమాండ్ రద్దు కావాలని పాదయాత్ర చేయడం అభినంద నీయమని చంద్రబాబు అరెస్టుతో జగన్ రెడ్డి రాజకీయం పరాకాష్టకు చేరిందని, ఈ అరాచకం అధికమైతే తిరుగుబాటు తీవ్రమవుతుంది జగన్ పెట్టిన అక్రమ కేసులతో ప్రజా చైతన్యం మొదలైందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అసౌకర్యాలు జరగకుండా జాగ్రత్తలు..

విశాలాంధ్ర-అమడగూరు : స్థానిక మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు గ్రామంలోని కొంతమంది చిరు వ్యాపారులు గుడిసెలను నిర్మించుకుని కూరగాయల దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. పాఠశాల ప్రక్కనే బస్సు రోడ్డు ఉండడంతో పాఠశాల విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందు లు పడుతున్నారని అమడగూరు సర్పంచ్ షబ్బీర్ భాష దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన సర్పంచ్ గత రెండు సంవత్సరాల క్రితం రేకు బంకులను తొలగిం చి,వ్యాపారస్తుల జీవనోపాధి దృష్ట్యా తోపుడుబండ్లపై ఆ స్థలంలో వ్యాపారం చేసుకోవాలని తెలిపారు. గురువారం వ్యాపారస్తులు మళ్లీ రేకు బంకులను ఏర్పాటు చేయడంతో ఆగ్రహించిన సర్పంచ్ వ్యాపారస్తులతో మాట్లాడుతూ గడప గడప కార్యక్రమంలో విద్యార్థుల సమస్యలను ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి వెంటనే నాలుగు లక్షల రూపాయలను ప్లాట్ఫారం కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక పోలీస్ వారి సహాయంతో బంకులను తొలగించి, విద్యార్థుల రాకపోకలకు ప్లాట్ఫారం పనులను వెంటనే ప్రారంభించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ,ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపారస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఇరువైపులా చెరువులు ఉండడంతో గత 20 సంవత్సరముల నుండి ఈ స్థలంలో దుకాణాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఇప్పుడు అవి కూడా తొలగించడంతో మేము బ్రతుకుతెరువు కోల్పోయామని, ఇకపై మేము జీవనోపాధి ఎలా చేసుకోవాలని, మా పిల్లలను కుటుంబాలను ఎలా పోషించుకోవాలని వారు ఆవేదన చెందారు. ఇప్పటికైనా పై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మా బ్రతుకుతెరువు కోసం దుకాణాలను ఏర్పాటు చేసుకోవడానికి గ్రామంలో స్థలం కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వెంకటనారాయణ, ఏ ఎస్ ఐ ధనుంజయ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

విశాలాంధ్ర - గుడిబండ : మండలంలోని ఆర్ అనంతపురం ఆర్డిటి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 15 మండలాల్లో మొత్తం 7,757 మంది రైతులు 8,051 హెక్టార్లలో కార్బన్ సీక్వెస్ట్రేషన్ అగ్రోఫారెస్ట్రీ ప్రోగ్రామ్లో నమోదు చేసుకోవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటానికి కార్బన్ రిమూవబుల్ యూనిట్ల ద్వారా వచ్చే 20 సంవత్సరాల సంపాదనకు ఒక అడుగు ముందుకు వేశారు.రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా సహజసిద్ధమైన రీతిలో చెట్లను పెంచాలని గురువారం ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఎకార్న్ కార్యక్రమంలో పాల్గొన్న రైతుల అవగాహన నిర్వహించారు. హరిత విప్లవ పితామహుడు ఎంఎస్స్వామి నాథన్కు ఘనంగా నివాళులర్పించారు. స్వామినాథన్ (98) ఈరోజు కన్నుమూశారు. ఎ.ఎఫ్.ఎకాలజీ సెంటర్కు చెందిన అగ్రికల్చర్ స్పెషలిస్ట్ నర్ల వీరభద్రరెడ్డి గొప్ప వ్యవసాయ శాస్త్రవేత్త కృషిని వివరించిన అనంతరం సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎకార్న్ కోఆర్డినేటర్ వి.శంకర్, ఎస్.రమేష్, సి.హనుమంత్ పాల్గొన్నారు.

బాబుతో నేను..కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర -ముదిగుబ్బ: తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్, పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు, ముదిగుబ్బ మండల కేంద్రంలోని టిడిపి నాయకులు, బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించి, ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కక్షపూరితంగానే చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించిందన్నారు.ఈ కార్యక్రమంలో గద్దం మోహన్,చికెన్ తిరుపాలు, ఉత్తమ నాయుడు, కొలసాని చంద్ర రియాజ్, గోనుగుంట్ల రామాంజి, సురేంద్ర, నంద, వెంకటపతి, ప్రతాప్, గాజుల చంద్ర, రాధమ్మ టిడిపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.